teluguislam.net



# భర్త హక్కుల ప్రాముఖ్యత

**175వ అంశం** భర్త హక్కును నెరవేర్చలేని స్త్రీ అల్లాహ్ హక్కును కూడా నెరవేర్చజాలదు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబీ ఔఫా (రజి) కథనం ప్రకారం మహనీయ ముహమ్మద్(స) ఇలా ప్రబోధించారు: "ఏ శక్తి స్వరూపుని చేతుల్లో నా ప్రాణముందో ఆ అస్తిత్వం సాక్షిగా! స్త్రీ తన భర్త హక్కును నెరవేర్చనంతవరకూ తన ప్రభువు హక్కును కూడా నెరవేర్చజాలదు. ఒకవేళ స్త్రీ 'పాలాన్' (గుర్రం లేక ఒంటె వీపుపై వేయబడిన మెత్త)పై కూర్చుని వున్నాసరే భర్త పిలిచినప్పుడు కాదనకూడదు" (ఇబ్నుమాజా-1853 సహీహ్).[1]

**176వ అంశం** ఏ స్త్రీ కూడా భర్త హక్కును సంపూర్తిగా నెరవేర్చజాలదు.

హజ్రత్ అబూ సయీద్ ఖుదరీ (రజి) కథనం : దైవప్రవక్త (స) ఈ విధంగా ప్రవచించారు: "భర్తకు భార్యపై ఎంతగా హక్కు ఉందంటే, ఒకవేళ భర్తకు గాయమై, ఆ గాయాన్ని భార్య నాకినా భర్త రుణం తీర్చుకోజాలదు." ఈ హదీసును హాకిమ్, ఇబ్నెహిబ్బాన్, ఇబ్నె అబీషీబా, దారె ఖుత్నీ, బైహఖీ సహీహ్ అని తమ గ్రంథాలలో పొందుపరిచారు.[2]

**177వ అంశం** భర్త హక్కును నెరవేర్చని భార్యను స్వర్గకన్యలు శపిస్తారు.

దైవప్రవక్త (స) ప్రవచించారని హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) తెలిపారు: "ఏ ఇల్లాలి మూలంగానయినా భర్తకు బాధ కలిగినప్పుడు పెద్ద కన్నులు గల స్వర్గకన్యలలోని (ఈ భర్తకు కాబోయే) భార్య ఇలా అంటుంది - 'అల్లాహ్ నిన్ను నాశనం చెయ్య! అయన్ని బాధించకే. ఆయన కొన్నాళ్ళు మాత్రమే నీ దగ్గర ఉంటారు. అతి త్వరలోనే ఆయన నిన్ను వీడి మా దగ్గరకు రానున్నారు." (ఇబ్నుమాజా-2014 సహీహ్).[3]

---

1. సహీహ్ సుననె ఇబ్నుమాజా, లిల్ అల్బానీ- మొదటి భాగం, హ.నెం.1533
2. సహీహ్ జామె అస్సగీర్ వ జియాదతిహి, లిల్ అల్‌బానీ, మూడవ భాగం, హ.నెం.3143
3. సహీహ్ సుననె ఇబ్నుమాజా, లిల్ అల్బానీ - మొదటి భాగం, హ.నెం.1637